# అమ్మా... నువ్వే నవ్వచ్చే

— సి. సుజాత

''ఇయ్యాళ పనిలే. ఈదంతా సుబ్బరంగా ఆళ్ళే ఊడ్చేసినారు. రోడ్డంతా ఇదిగో అమ్మి. అద్దంలా గుందే''

''మళ్ళా ఈడు తాగొచ్చినాడా ఏందీ, కర్మ. ఏడ్నుంచి వచ్చినయిరా డబ్బులు నీకు. ఓర్నాయనో తిండిలేక ఏడుస్తా వుండే నీకు సారా తక్కువయిందంటరా. ఓయమ్మో నేనీ అదివాన్నం సంసారం ఈదలేను. నా కన్నోరింటికి పోతా''

రత్తి సివాలెత్తి పోయింది. నోరు తెరుచుకొని రత్తి వీరంగాలు చూస్తున్న రంగడికి రత్తి పుట్టింటి పేరువినగానే ఎక్కడలేని ఉత్సాహం ముంచుకు వచ్చింది.

''కన్నోరింటికి పోతవ. పోవే పో. ఆడ గడ్డి ఇదిగో ఇన్లా గడ్డి తిందువుగానీ. మా గొప్ప అమ్మా బాబుల్ని ఇదే సంపాయించింది. ఇదిగో కిందటి సంకురేతిరికి పుచ్చుకొన్న కాసులు ఇప్ప టికి నా చేతిల బడలా. పోపో. ఈసారి ఆ ఇన్నూరు తేకుండా వస్తివా నీకు దరువే''

''అయ్యో సంబడం. నువ్వుగాంగ ఇన్నూరు అప్పిస్తివా. నీ బొడ్డుకాడ డబ్బు తీసిస్తివా. అయ్యి నేను జేసి తెచ్చినా నా కన్నాళ్ళకి నేనుఇచ్చుకొన్నా నీకేల తిరిగి ఇవ్వాలంట''

''ఓసినీ దుంపతెగ. నీ కష్టారిజితివా, మరి నా కష్టారిజితవో. పిచ్చి పిచ్చి నకరా లెయ్యక ఆ డబ్బు కక్కమను''

''ఆ కక్కుతారు. నీ మొహానికి...'' రత్తి నోట్లోమాట నోట్లో వుండగానే రంగడు దాని మీద విరుచుకు పడ్డాడు.

''ఓ రంగా, అది సస్తదిరో నాయినా. అదసలే ఒట్టి మనిషి కాదురా. ఓరి దున్నపోతా, వదుల్రా దాన్ని'' మంచం మీద లేవ లేకుండా పడున్న ముసలాడు గొల్లుమన్నాడు.

రంగడికి ఆ కోపం దిగేసరికే రత్తి వళ్ళు హూనమయింది.

''పనిపాటు లేక తిన్నది ఏం గావాలా. ఇట్టా మనుషుల్ని ఇరసక తింటాడు'' రత్తి ఏడుస్తూ గొణుగుతోంది.

''అసలీ ఏలకి ఇంటికెందుకొచ్చినవేరా రంగా. ఇయ్యాళ పనిగానీ లేదా. మళ్ళీ స్త్రైయికు గానీ...''

''ఓర్నియ్యవ్వ. అదిగినా సెపుతుండగానే ఇది మొదలెట్టింది. ఇంగో''

''ఓరి బాబూ సెంద్రవా. ఏడబోయితివిరా తండిరీ. నేనీ బాధ బడలేనురో బాబో. నా వళ్ళు ఊనవయిందిరా. ఈడి సేతులిరిగిపోను. సావు దెబ్బలు కొట్టిండురా...''

రత్తి గొల్లుమంటూ వాకిట్లోకి వచ్చిన కొడు కుని చూస్తూ ఏడవడం మొదలు పెట్టింది.

''మళ్ళీ ఓసారి వాయిస్తేగానీదీనిపొగరు...'' అంటున్న రంగడు కొడుకుని చూసి వెనక్కు తగ్గాడు.

''మళ్ళీ కొట్టాడా. ఏమన్నావమ్మా?'' అన్నాడు చంద్రం. ఆ గొంతులో నమ్రత. ఆ మృదుత్వం రంగడిని నోరెత్తనివ్వవు.

''పనికెళ్ళి ఎంటనే వచ్చాన్రా. పైగా రోడ్లన్నీ ఎవరో సుబ్బరంగా సిమ్మి పెట్టేరని అబద్దాపు కూతలు కూస్తా వున్నాడు. కిందటేల ఆమైన ఈడులు ఊడ్చకుండా తాగి తొంగున్నందుకేగా ఉద్దేగం లోంచి పీకి పారేస్తిరి. అయ్యలమ్మల కాళ్ళట్టుకొని నానా పాట్లు బడితే మళ్ళా ఆ ఉద్దేగం వచ్చింది. ఈడు తాగొచ్చి ఇచకాలు సెబుతున్నాడని తాగొచ్చినవా అన్నా. అంతేరో కొడకా. నన్ను సావ గొట్టిండురా సెంద్రివా''

రత్తి మళ్ళీ శోకం అందుకొంది. చంద్రం కళ్ళెత్తి తండ్రి వేపు చూసేసరికి తప్పు ఒప్పేసు కున్నాడు రంగడు.

''మాటికీ తాగొచ్చినవా అందిరా. యాడుం డయి సొమ్ములు? ఇంతకు మునుపే పోరగాళ్ళు రోడ్లంతా ఊడ్చేసినారు. ఈదిలో సెప్పులు గుట్టేస్రు. అది సెప్పపోతే ఇనిపించుకొంటదా. ఓమని గోలెత్తింది''

చంద్రం మొహం తిప్పుకొన్నాడు. ఆగమన్నా ఆగని నిట్టూర్పు గుండెల్లోంచి దూసుకొని వచ్చింది. తల్లి వైపు చూశాడు.

మాసిన చీరె, మురికి చేతులు, చాకిరీలో వున్న అస్తి పంజరం. ఆ ఎముకల పోగుని ఇంకాస్త కుంగదీశాడు తండ్రి.

''నిజమేనమ్మా, ఈ రోజు ప్రదర్శన చేశారు. వాళ్ళే రోడ్లు ఊడ్చి చెప్పులు కుట్టి మనం చేసే పనులన్నీ చేసేశారు'' మట్టి గోడకు చేర గిలబడుతూ నిదానంగా అన్నాడు. ఆ గొంతులో ఏ భావమూ లేదు.

''ఎవురూ, ఎవ్రురా సెప్పులు కుట్టిందీ...''

కుక్కి మంచంలో తాత ఆత్రం చూసేదు ''ఎరికలా ఏంది?''

ముసలాడి గుండె గుభేలుమంది. ''సెప్పులు కుట్టేది మన హక్కు. ఇందులో ఎరికలకూ, మాలోళ్ళకు పోటీ ఎందుకు!'' అన్నట్లు ఆత్రం చూపించేదు.

చంద్రం నవ్వుతూ "ఏం తాతా చెప్పులు ఇంకెవరూ కుట్టకూడదా. మనవే ఎప్పుడూ కుదు తానే వుండాలా?''

ముసలాడు మనవడి నవ్వు చూసి సర్దు కొన్నాడు.

''కాదురా అబ్బీ, తాతల్నాటి నుంచి మనవే ఈ వృత్తి చేసుకుంటున్నావా? ఆ ఎర్ర ఏసోబు గాడు దుకాణం ఎట్టించేసి ఆడు కుట్టింసేస్తా వున్నాడ్రా. అదేం పనీ! ఆళ్ళు పొలాల్లో ఎలకలు పట్టేటోళ్ళు. మనకీ, ఆళ్ళకీ పోటీ ఏంటంట''

చంద్రం నవ్వేశాడు.

''నిజం తాతా. బాగా చెప్పేవు. మరి నాకూ నేర్పలేదే. నా సెప్పు తెగినా నేను కుట్టుకోలేక పోతున్నా. మరి నువ్వే ఓపిక తెచ్చుకొని కుట్టి పెడతావున్నావు. నేను నేర్చుకోవద్దా?''

ముసలాడు తడబడ్డాడు.

శుభ్రంగా ఉతికిన బట్టలు, తీరుగా దువ్విన జుట్టు, కళ్ళజోడు, నవ్వుతూ తన వైపు చూస్తున్న చంద్రం మొహం చూస్తుంటే ముసలాడికి అన్నం తినకుండానే కడుపు నిండి పోయింది.

''నీకెందుకురా ఆటి జోలి. సక్కంగా సదువు కొన్నవా. నీకు మంచి ఉద్దేగం వస్తాది. పెద్దిం టోళ్ళా దరిజాగా బతుకు తావు నాయనా'' అన్నాడు.

చంద్రం గుండెల్లో ఎక్కడో బలమైన దెబ్బ తగిలిన భావన కలిగింది.

ఈ పెద్దింటోళ్ళలాగా బతకడం అన్న భావన ఎలా పోగొట్టడం?

''అయ్యా ఆ పెద్దింటోళ్ళే బజార్లుఊడ్చిందీ,

సెప్పులు కుట్టేందీ ఆళ్ళే అయ్యా. దొర బాబు లంతా సీపుళ్ళట్టుకొని బరబరా రోడ్డు ఊడ్చిన్రు. రోడ్లంట ఎళ్ళే మారాజుల సెప్పులు అడుక్కొని కుట్టిన్రు'' అన్నాడు రంగడు.

''ఎట్టా! ఆళ్ళకేం కరమ!'' ముసలాడు నోరు తెరిచాడు.

''యావో ఎవరడిగిన్రు. మేవంతా సీపుళ్ళట్టు కొని సూస్తా వుండి పోతివి. ఆళ్ళు అరుసుకుంటా ఎళ్ళి పోయిన్రు. గవుర్మెంటు మనకే ఎక్కువ ఉద్దేగాలు ఇచ్చేస్తానని సెప్పిందంట. అదే ఆళ్ళ కోపం''

బాధ కలిగింది చంద్రానికి.

''అంతేరా నాయనా ప్రపంచకం ధోరణే! ఏదో కాస్త బాగుపడే రోజులు వచ్చినాయంటే ఈల్లేందిరా కళ్ళ నిప్పులు పోసుకుంటారు...''

''అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తినా నివ్వదు అన్న సావిత అయ్యింది!'' అన్నది రత్తాలు అంతకు క్రితం జరిగిన గొడవలో ఊడిపోయిన జుత్తు ముడిపెట్టుకుంటూ. ఏదో గుర్తొచ్చినట్టు మళ్ళీ అంది — ''ఇందాకా నేను పనిచేసే కాడ దొరసాని నా జుట్టు చూసి, 'నీ జుత్తేందే ఇంత నల్లంగా, పొడుగ్గా ఉండాది... అవులే దిగులా, సింతా! కాయకష్టం చేసుకొని బతికేవాళ్ళకేం దిగుళ్ళు! దిగుళ్ళంతా మాకేనాయె. అందుకే మా జుట్టు ముప్పై ఏళ్ళు రాకముసుపే తెల్లంగా పోయి ఊడిపోతుంది. ఇకన్నీ మీ రోజులేనే. మీ కాడ మేం పనిచేసే రోజు లొస్తున్నాయి' అంటూ ఊరి కూరికే యాష్ట పడిందిరా!''



గుండె గొంతులోకి వచ్చినట్లయింది చంద్రానికి. తల్లి పనిచేసే యిల్లు తనకి కొత్త గాదు. ఊహ వచ్చాక ఎన్నోసార్లు ఆ వాకిలి ఎదు రుగా నిలబడ్డాడు. బడి నుండి వచ్చేసరికి తల్లి ఇంట్లో వుండేదికాదు. ఏ ఇళ్ళల్లో పని చేస్తూందో వెతుక్కుంటూ ఆ ఇంటికి ఎన్నోసార్లు వెళ్ళాడు. గుమ్మం ఎదురుగా టి.వి. కనబడుతూ వుం టుంది. తనతోటివాడు, ఆ ఇంటి బిడ్డ రమేష్ సోఫాలో కూర్చుని టి.వి. చూస్తూ వుంటాడు. ఆ వాకిలి దాటి లోపలికి పోయే ధైర్యం లేక, అమ్మ పని అయేవర కేవలనే చతికిలపడి ఎన్నోసార్లు నోరు తెరుచుకొని ఆ టి.వి. చూసేవాడు. ఆ ఇంటి ఇల్లాలు తల్లి ఈడుదే. శుభ్రమైన జరీ చీరెలో పండులా ఉంటుంది. తల్లిలా ఎండిపోయి ఎముకల గూడులా ఉండదు. అయితే సహజంగా తల్లికి ఉన్న మూరెడు జుత్తు కూడా ఆ ఇల్లాలికి కంటగింపు కావాలా...!

''నువు గమ్మునుండే! ఆళ్ళకేదో మనస్సుకి కష్టం తోసి అలాగనివుంటారు. మనం తలొంచు కొనిపోవాలి'' చెపుతున్న తండ్రి వైపు చురుక్కు మంటూ చూసాడు చంద్రం.

''ఎందుకు గమ్మునుండటం! వాళ్ళకి మంచి ఇళ్ళు, వసతులు ఉన్నాయని మనం కుళ్ళు కున్నామా? విశ్వాసంగా కుక్కలాగా ఆ ఇళ్ళకి, ఆ మనుషులకి ఊడిగాలు చేయటం లేదా? చివరికి ముష్టి తెచ్చుకొని తినే యాయవారం అయ్య గారు— అదే యాజులుగారికి గూడా అమ్మ అంట్లు తోముతుందే!? నువ్వు చీదులు చిమ్మి, పాత చెప్పులు కుట్టేవాళ్ళకంటే ఎక్కువే సంపాది స్తావు. మన ఇంట్లోకి ఏ ఒక్కరూ పనుల్లోకి రారేం? ఆ పెద్దింటోళ్ళు దరిద్రం వస్తే మన కులాల ఇండ్లల్లో అంట్లు తోముతారా?''


''ఊరుకోరా సెంద్రిగా. అంత కోపమెందు కురా. కాసింత మెల్లంగ ... ఎవ్వరన్నా ఎంటే

జాస్తి అవుతాది. మనిండ్లలో సేసేందుకు ఏ పని ఉంటాదిరా?''

''ఏం! మనం అన్నం వండుకోమా, అప్పుములు చేసుకోమా? పనులందరికీ ఉంటాయి. స్తోమత... సుఖంగా బతకగలిగే స్తోమత విషయం ఆలోచించాలిగాని కులం పేరుతో మనమే చాకిరీ చెయ్యాలని రాసిపెట్టి ఉంటుందా. వాళ్ళకి దబ్బిచ్చి పనులు చేయించుకొనే వెసులుబాటు ఉంటుంది. మనం లేదంటే లేదు!'' అన్నాడు చంద్రం ఆవేశం ఆపుకొంటూ.

''ఆళ్ళ పుటక అట్లాంటిది సెంద్రా. నువ్వు కోపం సెయ్యనంటె ఒక్క మాట. మనకీ, వాళ్ళకీ పోలికేంటిరా...!'' రత్తాలు గొంతులో మరగకాగిన జీవితానుభవం.

చంద్రం వెర్రిచూపులు చూశాడు తల్లి వంక. ఎంతో నిరాశతో తరతరాల బానిసత్వ భావం నరనరాన నింపుకొన్న ఆ పేద తల్లివంక వేల కళ్ళతో మరీ మరీ చూడాలనిపించింది. ఆ వేల కళ్ళనే ఆమె కిచ్చి మారుతున్న ప్రపంచాన్ని చూపాలనిపించింది. కళ్ళనీళ్ళ సుడి మధ్య ఆమె రూపం అస్పష్టంగా కదులుతుంటే వేదనగా,




ఆర్తిగా చూశాడామెను.

ఆవిడ తన తల్లి మాత్రమే కాదు — శిథిలమై చెదలు పట్టిన దేశమాత!

ఈ మురికి జీవితమే తనకు అనివార్యమను కుంటున్న పిచ్చి తల్లి!!

'అమ్మా నిన్నెలా నమ్మించను... మనుషులందరూ ఒక్కటేనని నీ కెలా చెప్పను? అందరిలా నవ్వే హక్కు, సుఖపడే హక్కు నీకూ, నాకూ ఉందని నీకెలా అర్థం అవుతుంది! నా కన్నతల్లీ... ఏ సౌకర్యాలూ, ఏ అవకాశాలూ ఏ ఒక్కరి సొంతం కాదని, అందరూ అన్నీ అనుభవించేందుకు అవకాశం వుందని నీ కెలా అర్థం అయ్యేలా చెప్పనే నా పిచ్చి తల్లి...' ●


# KALYANI CORRESPONDENCE COLLEGE (Regd. 963)

(MANAGED BY KALYANI EDUCATIONAL SOCIETY)

3-4-417, Ist Floor, Basanth Talkies Lane, Kachiguda 'X' Roads, Hyderabad - 27.

## OUR ACHIEVEMENT
## KAKATIYA UNIVERSITY RESULTS - 91

| B.A. | | B.Com | | B.Ed. | |
|---|---|---|---|---|---|
| PART-I | 78% | PART-I | 73.5% | Regular | Correspondence |
| PART -II | 72% | PART -II | 69% | | |
| FIRST CLASS | 14% | FIRST CLASS | 12% | 75% | 85% |
| SECOND CLASS | 15% | SECOND CLASS | 15% | | |

## OUR ADMISSION GUIDANCE FOR FOLLOWING COURSES

### B.A. B.Com
★ Pass Privately without any Qualification.
★ Medium: English/Telugu/Hindi
NOTE: From Govt. of India/A.P. Recognised University

### INTERMEDIATE & METRICULATION
★ Pass without any Basic Qualification.
★ Note: Above all courses are Recognised by the Govt. of India/A.P. for Employment & Future Education.

### B.Ed. 1991-92 Batch
★ All graduates are eligible ★ Regular class will be conducted with experienced Lecturers.
★ Special notes will be given.

### T.T.C. (Secondary Teacher Training Course)
★ Conducted by Secondary School Education Board. PATNA (Recognised by Govt. of India its equalent to S.C.B.t. of A.P.)

| Eligibility | Duration | Medium |
|---|---|---|
| S.S.S. Pass | 2 Years | English |
| INTER Pass | 1 Year | Tlugu |

For More details contact in person or send M.O. Rs. 25/- to Director.